# మహా పత్రిక ఖమ్మం



గురువారం 15-1-2026


పాఠకులు, ఏజెంట్లు, ప్రకటనకర్తలు, శ్రేయోభిలాషులకు
మహా సంక్రాంతి శుభాకాంక్షలు

### ముఖ్య గమనిక

సంక్రాంతి సందర్భంగా సెలవు ప్రకటించడం జరిగింది. రేపు పేపర్ రాదు. పునర్దర్శనం శనివారం



02

## సంప్రదాయాలను భావితరాలకు అందించాలి

సాంస్కృతి, సంప్రదాయలను బావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర నాయకులు పోటు రంగారావులు అన్నారు. కారేపల్లి మండలం టేకులగూడెంలో సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్, పీవైఎల్, పీవోడబ్ల్యు, పీడీఎస్‌యు ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు.



04

## పోరాటాలతోనే సమస్యలు పరిష్కారం

సిపిఐ శత వసంతాల సాక్షిగా సమస్యలపై పోరాటం, వాటి పరిష్కారమే ధ్యేయంగా మరో వందేళ్లు కూడా ముందుకు సాగుదామని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు.






# నేను వస్తున్నా

## 18న జిల్లాకు రేవంత్ రెడ్డి రాక

- సీఎం పర్యటనకు ముమ్మర ఏర్పాట్లు
- ఏదులాపురం పరిధిలో శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలకు శ్రీకారం
- జిల్లాలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులపై ముఖ్యమంత్రికి వివరించేందుకు శాఖల వారీగా పవర్ పాయింట్ ప్రెజెంటేషన్లు
- ఏర్పాట్లను పరిశీలించిన ఇంచార్జి కలెక్టర్ డాక్టర్ శ్రీజ, సీపీ సునీల్ దత్

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఈనెల 18న ఖమ్మం జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆమె పోలీస్ కమిషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్ పి.శ్రీనివాసరెడ్డితో కలిసి క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఏదులాపురం మున్సిపాలిటీ, కూసుమంచి పరిధిలో జరగనున్న శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల ప్రాంతాలను వారు సందర్శించారు. ఈ సందర్భంగా ఇన్ చార్జి కలెక్టర్ మాట్లాడుతూ నర్సింగ్ కళాశాల సమీపంలో హెలీప్యాడ్‌ను డీజీసీఏ ప్రమాణాల మేరకు సిద్ధం చేయాలని అక్కడ అగ్నిమాపక వాహనాన్ని అందుబాటులో ఉంచాలని సూచించారు.

05

ఖమ్మం/భద్రాద్రి బ్యూరో, మహా



# ప్రజల శ్రేయస్సు ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**మహా, దుమ్ముగూడెం:** కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇచ్చిన ఆరు హామీలలో భాగంగా గృహజ్యోతి పథకం కింద ప్రతి కుటుంబానికి ప్రతి నెల 200 యూనిట్ల ఉచిత విద్యుత్తును అందజేయడం జరుగుతుందని కాశీనగరం గ్రామపంచాయతీ సర్పంచ్ మట్ట వెంకట్, కాంగ్రెస్ పార్టీ మీడియా అండ్ కమ్యూనికేషన్ జిల్లా కన్వీనర్ దేవా అన్నారు. బుధవారం మండల పరిధిలోని కాశీనాగరం, కే లక్ష్మీపురం గ్రామాల్లో వేరువేరుగా ఉచిత విద్యుత్ పేపర్లను లబ్ధిదారులు అందజేస్తూ ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కక సంక్రాంతి శుభాకాంక్షలు సందేశాల పత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గృహ జ్యోతి పథకం అమలు చేసి నేటి వరకు ప్రజలు చెల్లించాల్సిన సుమారు 3593లో కోట్ల ప్రజా ప్రభుత్వం పూర్తిగా భరించి లబ్ధిదారుల పక్షాన విద్యుత్ సంస్థకు నేరుగా చెల్లిస్తుందని ఇది ప్రజలపై ఆర్థిక భారం తగ్గించడం కాకుండా ప్రజా ప్రభుత్వ పాలన సంక్షేమ పాలనకు నిదర్శనం అని భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలు ప్రభుత్వం కొనసాగిస్తుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ లైన్ ఇన్స్పెక్టర్ ఉదయ్, లైన్ మాన్ నరసింహారావు గ్రామస్తులు పాల్గొన్నారు.



# రామదాసు జయంతి ఉత్సవాలకు రండి

**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కు అహ్వానం.**

**నేలకొండపల్లి, మహా:** ఈ నెల 23 నుంచి జరగనున్న భక్తరామదాసు జయంతి ఉత్సవాలకు రావాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ను నిర్వహాకులు అహ్వానించారు. బుధవారం హైదరాబాద్ నుంచి మధిర వెళ్తున్న భట్టి మండలం లోని పైనంపల్లి టోలేట్ వద్ద స్థానిక నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా భక్తరామదాసు విద్వత్ కళాపీఠం ప్రతినిధులు కలిసి అహ్వాన పత్రిక ను అందించారు. ఈ నెల 23 నుంచి 25 వరకు జరిగే ఉత్సవాలలో పాల్గొనాలని కోరారు. ఉత్సవాల ఏర్పాట్లు, జరిగే కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి జెర్రిపోతుల అంజిని, కాంగ్రెస్ సేవాదళ్ పాలేరు నియోజకవర్గ కన్వీనర్ పి –బచ్చలకూరి నాగరాజు, కొమ్మినేని రమేష్ బాబు, జెర్రిపోతుల సత్యనారాయణ, కడియాల నరేష్, జెర్రిపోతుల బాబి, విద్వత్ కళాపీఠం ప్రతినిధులు సాధు రాధాకృష్ణమూర్తి, పెండ్యాల గోపాలకృష్ణమూర్తి, నంచర్ల దేవీప్రసాద్ తదితరులు పాల్గొన్నారు





# సంప్రదాయాలను భావితరాలకు అందించాలి

**మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య... టేకులగూడెంలో సంక్రాంతి క్రీడలు**

**కారేపల్లి, మహా :** సాంస్కృతి, సంప్రదాయలను బావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర నాయకులు పోటు రంగారావులు అన్నారు. కారేపల్లి మండలం టేకులగూడెంలో సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్, పీవైఎల్, పీవోడబ్ల్యు, పీడీఎస్‌యు ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. మహిళలకు ముగ్గుల పోటీలు, యువతకు క్రికెట్, వాలీబాల్ తో పాటు పలు రకాల పోటీలను నిర్వహించారు. విజేతలకు బహుమతులను అందజేశారు. ఈసంధర్భంగా సర్పంచ్ గుమ్మడి సందీప్ అధ్యక్షతన జరిగిన సభలో గుమ్మడి నర్సయ్య, పోటు రంగారావులు మాట్లాడుతూ తెలుగు పండుగలు మన సాంప్రదాయానికి ప్రతీకలన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు మన పండుగల యొక్క విశిష్టతను వివరించాలని వారు కోరారు. ఈకార్యక్రమంలోఉప సర్పంచ్ బిక్కసాని భాస్కర్, ప్రజాసంఘాల నాయకులు చంద్ర అరుణ, గుమ్మడి అనురాధ, గోకినపల్లి లలిత, సత్తిరెడ్డి, కోయ్యల శ్రీను, బాలు, పఅద్వీ, రాకేష్, మోహన్‌రావు, సక్రు, వేములపల్లి వీరన్న, అనసూర్య, రంగ్య, మొగిలి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.





# సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి

**మహా దుమ్ముగూడెం:** గౌరారం గ్రామపంచాయతీ పరిధిలోని లింగాపురం, తాటివారీగూడెం, పైడాకులమడుగు, గౌరారం గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని సర్పంచ్ రవివర్మతో కలిసి నూతన పాలకమండలి బుధవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో డాక్టర్ తెల్ల వెంకటరావుకు వినతి పత్రం అందించారు ఈ సందర్భంగా సర్పంచ్ వినతిపత్రంలో తెలుపుతూ.. పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో నెలకొన్న విద్య, వైద్యం, వ్యవసాయ సాగునీరు, రోడ్లు ఇలా అనేక రకాల సమస్యలతో ఇబ్బందులు గురవుతున్నారని వారికి శాశ్వత పరిష్కారం కొరకు అధికారులను సమయమైన పరుస్తూ తమ పంచాయతీ ప్రజలకు మేలు చేసే విధంగా కృషి చేయాలని దరఖాస్తులు తెలిపారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే పంచాయతీ పరిధిలో ఉన్న సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు. పంచాయతీ పరిధిలోని



సమస్యలను గుర్తించి అంకితభావంతో ఒక ప్రణాళిక సిద్ధం చేసి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడం నాయకత్వ లక్షణమని సర్పంచు రవివర్మను ఎమ్మెల్యే అభినందించారు అనంతరం ఎమ్మెల్యే సర్పంచ్ ఒకరికొకరు సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సున్నం రమేష్ నాయకులు సూర్యనారాయణ చంటి మడివి నారాయణ ముద్దరాజు నరసింహారావు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారికి భోగిపండ్లతో అభిషేకం







**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం కేశవాపురం- జగన్నాథపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి)లో బుధవారం భోగి పండుగను పురస్కరించుకొని అమ్మవారికి, అదేవిధంగా దేవాలయ ఆవరణలోని శ్రీ అన్నపూర్ణా సమేత కాశీ విశ్వేశ్వర స్వామివారి ఆలయంలోని అమ్మవార్లకు, భోగిపండ్లు(రేగుపండ్లు, పుష్పాలు)లతో అభిషేకించారు. తొలుత దేవస్థాన కార్యనిర్వహణాధికారి, ధర్మకర్తలమండలి సభ్యులు అర్చకులు, సిబ్బంది, భక్తులు భోగిపండ్లతో దేవాలయం చుట్టూ ప్రదక్షిణ చేసిన పిదప అమ్మవారికి భోగిపండ్లు అభిషేకించారు. పూజల అనంతరం భక్తులకు అమ్మవారికి అభిషేకం చేసిన భోగిపండ్లను వితరణ చేశారు. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు అధికసంఖ్యలో విచ్చేయడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. బుధవారం కావడంతో పరిసర గ్రామాల నుండే కాక ఇతర జిల్లాల నుండి భక్తులు అధికసంఖ్యలో తరలివచ్చారు. తమను చల్లంగా చూడాలని వేడుకుంటూ బోనాలు సమర్పించారు. అన్నప్రాశనలు, వాహనపూజలు, తలనీలాలు, అమ్మవారికి ఒడిబియ్యం, చీరలు, కనుములు, తదితర మొక్కులను చెల్లించుకొని అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదములను స్వీకరించారు. భక్తులకు అన్ని సౌకర్యాలను దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్.రజనీకుమారి, ధర్మకర్తలమండలి సభ్యులు ధర్మకర్తలు చీకటి కార్తీక్, అదునుమిల్ల సాయిబాబా, పెండ్లి రామిరెడ్డి, చెరుకూరి శేఖర్ బాబు, సందుపట్ల రమ్య, శనిగారపు శ్రీనివాసరావు, దుగ్గిరాల సుధాకర్ కల్పించారు. ఉచిత పులిహొర ప్రసాద వితరణ, మంచినీటి వసతి తదితర ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# బోగి మంటల్లో బిల్లు కాగితాలు దగ్ధం

## విబిజి రామ్ జి చట్టాన్ని రద్దు చేయాలి.. వ్యకాస ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్త నిరసన



**భద్రాద్రి బ్యూరో, మహా:** వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ గార్ అండ్ అజివిక మిషన్ గ్రామీణ(విబి జి రామ్ జి)చట్టాన్ని రద్దు చేసి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కొనసాగించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా బోగి మంటల్లో విబి జి రామ్ జి బిల్లు కాగితాలు దగ్ధం చేసి నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. కొమరం భీం కాలనీలో జరిగిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం మహాత్మా గాంధీ పేరుతో ఉన్న ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసి కూలీలను అన్యాయం చేసిందన్నారు. పథకం యొక్క మౌలిక స్వభావాన్ని మార్చివేసిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ పనులు దొరకని రోజుల్లో పని గ్యారంటీ కల్పించాల్సిన బాధ్యత నుంచి తప్పించుకోవడం కోసం కేంద్ర ప్రభుత్వం ఆ చట్టాన్ని రద్దు చేసిందని విమర్శించారు. అదేవిధంగా నిధుల కేటాయింపులో కూడా 90 నుండి 60శాతానికి తగ్గించిందన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలపై భారాలు మోపి ఉపాధి హామీని నిర్వీర్యం చేసే కుట్ర చేసిందన్నారు. గ్రామీణ నిరుద్యోగం కార్పోరేట్ సంస్థలకు అవసరమైనందున కేంద్ర ప్రభుత్వం వారి ప్రయోజనాల కోసం చట్టాన్ని మార్చిందని అన్నారు. వెంటనే విబి జి రామ్ జి బిల్లును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో దేశ వ్యాప్త ఆందోళనలు ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కోట బాలక్రిష్ణ , సిద్దెల రాములు, సోల్తి రఘు, నర్సింహారావు, భారతమ్మ, పూజారి నాగమణి, నసూర్ తదితరులు పాల్గొన్నారు.



# అంగరంగ వైభవంగా భోగి వేడుకలు

**నేలకొండపల్లి, మహా:** మండలం లోని వివిధ గ్రామాలలో బోగి వేడుకలు అంగరంగ వైభంగా నిర్వహించారు. తెల్లవారు జాము నుంచి ఉత్సవాలు చేపట్టారు.నేలకొండపల్లి లో పలు దేవాలయాలలో గోదాదేవి కళ్యానం నిర్వహించారు. కోరట్లగూడెంలో బోగి మంటల వద్ద సందడి చేశారు. బచ్చలకూరి నాగరాజు, కొత్తపల్లి సాయి, గడిపల్లి నవీన్, షేక్ సైదా, షేక్ మహబూబ్, పాషా, గడిపల్లి శ్రీను, షేక్ లాల్ పాషా, షేక్ నజీర్ తదితరులు పాల్గొన్నారు. నేలకొండపల్లి లో జరిగిన సంబురాలలో జెర్రిపోతుల అంజిని, రాయపూడి రోహిత్ తదితరులు పాల్గొన్నారు. మండల వ్యాప్తంగా ఆయా గ్రామాలలో భోగి సంబురాలు ఘనంగా నిర్వహించారు.


# ఆరెగూడెంలో ముగ్గుల పోటీలు



**నేలకొండపల్లి, మహా :** మండలం లోని ఆరెగూడెం లో బుధవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. గ్రామంలో మహిళలు పెద్ద ఎత్తున పోటీలో పాల్గొన్నారు. పోటీలో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. మొదటి బహుమతి సుజాత, రెండో బహుమతి గొలుసు' పవిత్ర, మూడో బహుమతి వీనింద్ర, నాల్గొవ బహుమతి ధనమ్మ, ఐదో బహుమతి స్వర్ణ లు పొందారు. కాగా పోటీలో పాల్గొన్న 110 మంది కి ప్రోత్సాహాక బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వడ్డె విశాల, వార్డు సభ్యురాలు గొలుసు మణి, గొరింట్ల అనంత లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటా..భోగి సంబరాలు

**భద్రాద్రి బ్యూరో, మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా బుధ వారం భోగి వేడుకలు ప్రజలు అత్యంత వైభవంగా సంబరంగా జరుపుకున్నారు. మకర సంక్రాంతికి ముందు రోజు వచ్చే భోగి పండుగను కుల మతాలకు అతీతంగా అందరూ ఘనంగా నిర్వహించుకున్నారు. పిల్లలు, పెద్దలు ఉదయాన్నే వీధుల్లో భోగి మంటలు వేశారు. ఆడపడుచులు అందమైన ముగ్గులతో ఇంటి వాకిళ్లను అలంకరించారు. పోటీపడి మరీ రథం ముగ్గులు వేశారు. వాటిలో గొబ్బెమ్మలను పెట్టారు. పిల్లలకు రేగిపండ్లతో స్నానాలు చేయించారు. మరోవైపు ఉదయాన్నే భక్తులు ఆలయాలకు తరలివెళ్లి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. సంక్రాంతి కోసం పలు కుటుంబాలు ఉత్తర భద్రాద్రి జిల్లా కేంద్రానికి తరలి రావడంతో సందడి నెలకొన్నది. హరిదాసులతోపాటు అలంక రించిన డూడూ బసవన్నలు ఇంటింటికీ తిరిగివెళ్లాయి. రావమ్మా మహాలక్ష్మీ.. రావమ్మా.. అంటూ హరిదాసుల సంకీర్తనలు, పిల్లాపాపలు సల్లంగుండాలని డూడూ బసవన్నలు దీవించారు.



## ఫోన్ అప్పగించిన ఎస్సై

**కారేపల్లి, మహా:** సెల్ ఫోన్ పోయి ఆశలు వదులుకున్న తరుణంలో ఆఫోన్ ను పోలీసులు రికవరీ బుధవారం అప్పగించారు. కారేపల్లి మండలం బక్కలతండాకు చెందిన బానోత్ వెంకటేష్ రెండేళ్ల క్రితం తన ఒప్పో సెల్ ఫోన్ ను పోగొట్టుకున్నాడు. వెంకటేష్ ఇచ్చిన ఫిర్యాదు తో పోలీసులు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా విచారణ నిర్వహించారు. కర్ణాటక రాష్ట్రంలోని గుల్బర్గా లో ఫోన్ ట్రేస్ చేసి రికవరీ చేసినట్లు ఎస్సై బైరు గోపి తెలిపారు. టెక్నాలజీ వినియోగించి పోన్ రికవరీలో మహిళా కానిస్టేబుల్ భానుశ్రీ కీలక భూమిక పోషించినట్లు ఎస్ఐ తెలిపారు. సెల్ పోగొట్టుకున్న బానోత్ వెంకటేశ్‌కు అప్పగించినట్లు ఎస్సై తెలిపారు.





## సంస్మరణ సభకు హాజరైన బీఆర్ఎస్ నాయకులు

**కారేపల్లి, మహా:** కారేపల్లి మండలం మంగళతండాకు బీఆర్ఎస్ నాయ కులు పిల్లలమర్రి వెంకటేశ్ నాయన మ్మ అనసూర్య ఇటీవల మృతి చెందిం ది. బుధవారం జరిగిన అనసూర్య సంస్మరణ కార్యక్రమానికి బీఆర్ఎస్ నాయకులు కొత్తతండా సర్పంచ్ దారావత్ మంగీలాల్, మలిదశ ఉద్యకారులు సోమందుల నాగరాజు హాజరై మృతిరాలి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు ఆర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బర్మావత్ కోటి తదితరులు ఉన్నారు.

## పర్ణశాల ఆలయంలో శ్రీకృష్ణ గోదా కల్యాణం



**మహా దుమ్ముగూడెం:** ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాల శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవా లయంలో ధనుర్మాస వ్రతం మహెూత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి ఈ మహెూత్స వంలో భాగంగా ఆఖరి రోజు స్వామివారి అమ్మవారికి 30వ పాశురం విన్నపం చేయడం జరిగింది. అనంతరం 10:30 కు శ్రీ కృష్ణ గోదా కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విశ్వక్సేన పూజ,పుణ్యావచనం, యూత్రాధారణ, రక్షబంధన యజ్ఞోపవిత్రధారస్వామి వారి అమ్మవారి ప్రవర్లు, మహా సంకల్పం మంగళాష్టకాలు జిలకర బెల్లం సమర్పణ మంగళ పూజ మంగళ ధారణ స్వామివారికి అమ్మవారికి ఆశీర్వాదం అనంతరం మంగళహారతి ఇచ్చారు. ఈ కార్యక్రమానికి గ్రామస్తులు భక్తులు విచ్చేసి స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు శేషం కిరణ్ కుమార్ చార్యులు భార్గవచార్యులు ఆలయ ఇంచార్జ్ వాసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పోరాటాలతోనే సమస్యలు పరిష్కారం

- వందేళ్ల స్ఫూర్తితో బలమైన ఉద్యమాలు
- సిపిఐ శత వసంత ఉత్సవ ముగింపు సభను జయప్రథం చేయండి
- ఖమ్మంలో లక్షలాది మందితో భారీ బహిరంగ సభ
- మున్సిపల్ కార్పోరేషన్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి
- ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు

**భద్రాద్రి బ్యూరో, మహా:** సిపిఐ శత వసంతాల సాక్షిగా సమస్యలపై పోరాటం, వాటి పరిష్కారమే ధ్యేయంగా మరో వందేళ్లు కూడా ముందుకు సాగుదామని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం కార్పోరేషన్ కార్యదర్శులు, పట్టణ కార్యవర్గ, కౌన్సిల్ సభ్యులు, మాజీ కౌన్సిలర్ల అత్యవసర సమావేశం స్థానిక శేషగిరి భవన్ సిపిఐ కార్యాలయంలో బుధవారం జరిగింది. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ దేశ స్వతంత్రానికంటే ముందే భారత గడ్డపై ఆవిర్భవించిన సిపిబ వందేళ్లు పూర్తి చేసుకుందన్నారు. బ్రిటీష్ బానిస సంకెళ్ల నుండి దేశాన్ని విముక్తి చేసేందుకు సిపిఐ రాజీలేని పోరాటం చేసిందని, ఈ మహా సంగ్రామంలో ఎందరో కమ్యూనిస్టు యువకిశోరాలు రక్త తర్పణం చేశారని చెప్పారు. భూమి కోసం భుక్తి కోసం నిరంకుశ నిజాంను గద్దెదింపేందుకు జరిగిన మహోత్తర తెలంగాణ సాయుధ పోరాటంలో నాలుగున్నరవేల మంది ప్రాణ త్యాగాలు చేశారని వేలాది గ్రామాలు విముక్తి పొందగా పది వేల ఎకరాల భూమిని పంచిన చరిత్ర సిపిఐకు ఉందని అదే విధంగా తెలంగాణ మలిదశ పోరాటంలో సిపిఐ పెద్దన్న పాత్ర పోషించిందన్నారు. నాటి నుండి నేటి వరకు అదే పోరాట పటిమతో సిపిఐ వందేళ్లుగా ముందుకు సాగుతోందని రానున్న శత వసంతం కూడా ప్రజలు కార్మికులు కర్షకులు రైతులు వ్యవసాయ కూలీలు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా ఉత్తేజ పూరితంగా ముందడుగు వేద్దామన్నారు. దేశంలో అధికారాన్ని అనుభవిస్తున్న బిజేపి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించి కషాయికరణ వైపు వేగంగా అడుగులేస్తోందని హిందుత్వ ఎజెండాతో ముందుకు సాగుతూ మతం పేరుతో ప్రజల మధ్య చిచ్చు పెడుతూ పబ్బం గడుపుకుంటోందన్నారు. మోడి సర్కార్ నిరుద్యోగాన్ని పెంచి పోషిస్తోందని ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుకు కట్టబెడుతూ దేశ సంపదను కారు చౌకగా అదానీ అంబానీ లాంటి కార్పోరేట్ దారుల చేతుల్లో పెడుతూ దేశాన్ని పేదరికం వైపుకు పరుగులు తీయిస్తోందన్నారు. సింగరేణిని ప్రైవేటీ కరణ చేసేందుకు చూస్తోందని, బొగ్గు బ్లాకులను ప్రైవేటు సంస్థల చేతుల్లో పెట్టి దశాబ్దాల చరిత్ర గల సింగరేణిని నిర్వీర్యం చేసేందుకు చూస్తోందని మండిపడ్డారు. దేశంలోని సబ్బండ వర్గాల ప్రజానికాన్ని కట్టుబానిసలుగా మార్చేందుకు చూస్తున్న బిజేపి ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని ఇందు కోసం కమ్యూనిస్టులు ఐఖ్యత, వామపక్ష ప్రజాతంత్ర శక్తుల ఐఖ్యత అనివార్యమని చెప్పారు. ఈనెల 18న ఉద్యమాల పురిటిగట్ట ఖమ్మం కేంద్రంగా సిపిఐ శత వంసత ఉత్సవాల ముగింపు సభ ఐదు లక్షల మందితో వైభవంగా జరగనుందని, 40 దేశాల నుండి కమ్యూనిస్టు ప్రతినిధులు తరలి వస్తున్నారని చెప్పారు. కమ్యూనిస్టులకు పస తగ్గిందంటూ నోళ్లు పారేసుకుంటున్న వారికి కనీవినీ ఎరుగని రీతిలో జరిగే ఈ శత వసంత సభ కనువిప్పు కానుందని, ఈ సభను విజయవంతం చేసేందుకు భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు. త్వరలో కార్పోరేషన్ ఎన్నికలు జరగనున్నాయని, నూతనంగా ఏర్పాటైన కొత్తగూడెం కార్పోరేషన్కు జరిగే ఎన్నికల్లో సిపిఐ విజయం సాధించేందుకు ఆయా డివిజన్ల కార్యదర్శులు, మాజీ కౌన్సిలర్లు ఇప్పటి నుండే కృషి చేయాలని, ప్రజలతో మమేకమై చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలని, గెలుపై లక్ష్యంగా ముందుకు సాగాలని సూచించారు. ఈ ఎన్నికల్లో స్థానిక పరిస్థితులు, స్థితిగతుల దృష్ట్యా కలిసివచ్చే వారితో పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. జిల్లా కార్యవర్గసభ్యులు కంచర్ల జమలయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో గెద్దాడు నగేష్, మునిగడప వెంకటేశ్వర్లు, మాచర్ల శ్రీనివాస్, బోయిన విజయ్ కుమార్, సత్యనారాయణా చారి, బండి నర్సింహా, గుమ్మడెల్లి దుర్గ, పల్లపోతు సాయి కుమార్, పైడిపెల్లి లక్ష్మీ, కైసర్, బాలాజీ నాయక్ పాల్గొన్నారు.



# నేను వస్తున్నాను

- సీఎం పర్యటనకు ముమ్మర ఏర్పాట్లు
- 18న జిల్లాకు రేవంత్ రెడ్డి రాక
- ఏర్పాట్లను పరిశీలించిన ఇంచార్జి కలెక్టర్ డాక్టర్ శ్రీజ, సీపీ సునీల్ దత్





**ఖమ్మం/భద్రాద్రి బ్యూరో, మహా:** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఈనెల 18న ఖమ్మం జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆమె పోలీస్ కమిషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్ పి.శ్రీనివాసరెడ్డితో కలిసి క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఏదులాపురం మున్సిపాలిటీ, కూసుమంచి పరిధిలో జరగనున్న శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల ప్రాంతాలను వారు సందర్శించారు. ఈ సందర్భంగా ఇన్ చార్జి కలెక్టర్ మాట్లాడుతూ నర్సింగ్ కళాశాల సమీపంలో హెలీప్యాడ్‌ను డీజీసీఏ ప్రమాణాల మేరకు సిద్ధం చేయాలని అక్కడ అగ్నిమాపక వాహనాన్ని అందుబాటులో ఉంచాలని సూచించారు. సీఎం కాన్వాయ్ కోసం అత్యుత్తమ వాహనాలను ఎంపిక చేయాలని ప్రొటోకాల్ ప్రకారం ప్రత్యేక వైద్య బృందం, 108 వాహనాన్ని వెంట ఉంచాలని స్పష్టం చేశారు. జిల్లాలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులపై ముఖ్య మంత్రికి వివరించేందుకు శాఖల వారీగా పవర్ పాయింట్ ప్రెజెంటేషన్లు సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటనను పురస్కరించుకుని జిల్లాలో పటిష్టమైన భద్రతా వలయాన్ని ఏర్పాటు చేయాలని సీపీ సునీల్ దత్ పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయ ఇంచార్జి తుంబూరు దయాకర్ రెడ్డి, ఏదులాపురం మున్సిపల్ కమిషనర్ ఏ.శ్రీనివాస రెడ్డితో పాటు ఇరిగేషన్, ఆర్ అండ్ బీ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.






06
FOLLOW: @ANNTELUGU
15-1-2026
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# బోగిమంటలతో యువత కేరింతలు



**కారేపల్లి, మహా:** సంక్రాంతి సందర్భంగా పల్లెలో గ్రామీణ క్రీడలు సందడిరగా సాగాయి. కారేపల్లి మండలం ఎర్రబోడు, వెంకిట్యాతండా, టేకులగూడెంలో స్త్రీ, పురుషులకు వివిధ పోటీలను నిర్వహించారు. తాడులాగుడు పోటీలు అలరించాయి. నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు తమ గ్రామాలల్లో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ప్రముఖ న్యాయవాధి నర్సింగ్ శ్రీనివాసరావు తన తల్లిదండ్రులు జ్ఞాపకార్ధం ఎర్రబోడులో గ్రామీణ క్రీడలు, డాన్స్, ముగ్గుల పోటీలను నిర్వహించారు. వెంకిట్యాతండాలో సర్పంచ్ బానోత్ భూలి, మాజీ ఎంపీపీ బానోత్ దేవ్లానాయక్ ఆధ్వర్యంలో యువకులకు వాలిబాల్, తాడులాగుడు పోటీలను నిర్వహించారు. టేకులగూడెంలో సర్పంచ్ గుమ్మడి సందీఫ్ ఆధ్వర్యంలో పోటీలను నిర్వహించారు. ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య చేతుల మీదిగా బహుమతులు అందజేశారు.

### యువత కేరింతలు

బోగి పండుగను పురస్కరించుకోని బుధవారం తెల్లవారుజామున గ్రామాల్లో బోగి మంటలు వేసి దాని చుట్టు తిరుగుతూ నృత్యా చేశారు. విశ్వనాధపల్లిలో సహకుటుంబ సమేత వాట్సప్ గ్రూపు ఆధ్వర్యంలో సంక్రాంతి సంబురాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. గ్రామీణ క్రీడలతో అలరిస్తున్నారు. 20 కుటుంబాల వారు ఒక్క దగ్గర చేరి పండుగను జరుపుకోవటంతో వారిని గ్రామస్తులు ఆసక్తిగా గమనిస్తున్నారు.





# గ్రామ స్థాయి క్రికెట్ పోటీలలో విజేతగా నిలిచిన వాసు లెవెన్ టీం

**జూలూరుపాడు, మహా:** సంక్రాంతి సంబురాలలో భాగంగా మండలంలోని తడపట నర్సాపురం గ్రామ పంచాయతీ పరిధి దండుమిట్ట తండా లో గ్రామస్థాయి క్రికెట్ పోటీలను నిర్వహించడం జరిగింది. మొత్తం ఏడు టీములు పోటీలో పాల్గొన్నారు. బుధవారం జరిగిన చివరి ఆటలో నర్సాపురం కాలనీకి చెందిన వాసు లెవెన్ టీం సభ్యులు ఉత్తమ ఆటతీరును ప్రదర్శించి మొదటి స్థానంలో విజేతగా నిలిచారు. తన బ్యాటుతో పరుగుల వరదను సృష్టించి, ప్రేక్షకులను అలరించి, అర్ధ శతకం తో భూక్య రమేష్ బెస్ట్ బ్యాట్స్మెన్ సీల్డ్ ను దక్కించుకున్నారు. దండుమిట్ట తండా కు చెందిన హనుమాన్ లెవెన్ టీం రెండవ స్థానంలో నిలవగా, జైశ్రీరామ్ టీం మూడవ స్థానంలో నిలిచింది. విజేతలకు గ్రామ పెద్దలు ఫస్ట్ ప్రైస్ 10,116/- సెకండ్ ప్రైజ్ 7,516/- థర్డ్ ప్రైస్ 5,116/- తో పాటు, ట్రోఫీ లను అందజేశారు. ఈ కార్యక్రమంలో లేళ్ళ గోపాలరెడ్డి, లేళ్ళ అప్పిరెడ్డి, సంఘం చిన్న రాజు, గోసు రామారావు, పుప్పాల శ్రీనివాసరావు, లేళ్ళ నవీన్ రెడ్డి, భూక్య హరీష్, భూక్య రమేష్, రవి, సురేష్, నగేష్, చిన్నా, బానోతు మంగు తోపాటు, గ్రామస్తులు పాల్గొన్నారు.







# జర్నలిస్టులను వెంటనే విడుదల చేయాలి

**నేలకొండపల్లి,మహా:** అర్ధరాత్రి జర్నలిస్టులను భయభ్రాంతులకు గురిచేసి అక్రమం గా అరెస్టు చేయటాన్ని తీవ్రంగా ఖండించిన నేలకొండపల్లి మండల సిపిఐ కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు. మాట్లాడుతూ...పండుగ పూట కుటుంబ సభ్యులతో గడపకుండా జర్నలిస్టులను అరెస్టు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. అరెస్టు చేసిన జర్నలిస్టులను బేషరతుగా వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జర్నలిస్టులు ఏమైనా తీవ్రవాదులా అర్ధరాత్రి అరెస్ట్ చేయటానికి అని అన్నారు. మీడియా స్వేచ్ఛ పై దాడి చేయడం ప్రజాస్వామ్యానికి తూట్లు పొడవటమేనని అన్నారు.





# ఎన్నికల సమరానికి కసరత్తు ముమ్మరం..!

- ఓటర్ల తుది జాబితా విడుదల..మహిళా ఓటర్లే అధికం
- ఇక రిజర్వేషన్లు, పోలింగ్ స్టేషన్ల ఏర్పాట్లపై అధికారుల నిమగ్నం
- ఎక్కడి నుంచి బరిలో నిలవాలనే ఆశావహులు సమాలోచనలు

**భద్రాద్రి బ్యూరో, మహా:** మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలను జరిపేందుకు సంబంధించిన పనులను కాంగ్రెస్ ప్రభుత్వం ముమ్మరం చేస్తుంది. అంతేకాకుండా ఫిబ్రవరిలో మున్సిపల్ ఎన్నికలు పూర్తిచేయాలనే ఆలోచనలో ఉన్నట్లుగా తెలుస్తుంది. దీనిలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల సంబంధించిన పనులను అధికారులు సైతం ముమ్మరం చేశారు. కార్పొరేషన్, మున్సిపాలిటీల పరిధిలోని వార్డుల్లో ఓటర్లకు సంబంధించిన ముసాయిదా జాబితాను ఈనెల 1న అధికారులు విడుదల చేసిన విషయం తెలిసిందే. అధికారులు అభ్యంతరాలను స్వీకరించి వాటిని సరి చేసిన అనంతరం కొత్తగూడెం కార్పొరేషన్తో పాటు ఇల్లెందు, అశ్వారావుపేట మున్సిపాలిటీల్లోని తుది జాబితాలను సైతం వెల్లడించారు. అభ్యంతరాలను సరి చేయడంతో ఓటర్ల సంఖ్య కొంతమేర తగ్గింది. తుది జాబితా విడుదల కావడంతో అధికారులు, సిబ్బంది ఇక రిజర్వేషన్లు, పోలింగ్ స్టేషన్ల ఏర్పాట్లపై కసరత్తు చేస్తున్నారు.

**రిజర్వేషన్ల ఎలా ఉంటాయో...**

డివిజన్లు, వార్డులు, చైర్మన్, మేయర్ పదవులకు సంబంధించి రిజర్వేషన్లు ఎలా ఉంటాయి. ఎక్కడి నుంచి బరిలో నిలవాలని ఆశావహులు సమాలోచనలు చేస్తున్నారు. తమకు అనుకూలమైన రిజర్వేషన్ రాకుంటే ఎవరిని బరిలో నిలపాలనే దానిపై లెక్కలు వేసుకుంటున్నారు. గతంలో ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయిన వారు సైతం కొత్తగూడెం మేయర్ పదవి దక్కించుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. మాజీ కౌన్సిలర్లు సైతం ఈసారి మేయర్ సీటుపై ఆశలు పెంచుకుంటున్నారు.

## మహిళామణుల ఓటర్లే ఎక్కువ..

కొత్తగూడెం కార్పొరేషన్, ఇల్లెందు, అశ్వారావుపేట మున్సిపాలి టీల్లో అభ్యంతరాల స్వీకరణ అనంతరం అధికారులు తుది జాబితాను విడుదల చేశారు. దీని ప్రకారం కొత్తగూడెం కార్పొ రేషన్ తో పాటు ఇల్లెందు, అశ్వారావుపేట మున్సిపాలిటీల్లో మహిళా ఓటర్లే అధికంగా ఉన్నారు. కొత్తగూడెం కార్పొరేషన్లో 60 డివిజన్లు ఉండగా వీటి పరిధిలో మహిళా ఓటర్లు 70,314 ఉంటే, పురుషులు 64,431 మాత్రమే ఉన్నారు. ఇతరులు 30 మందితో కలిపి మొత్తం 1,34,775 మంది ఓటర్లు ఉన్నారు. ఇల్లెందు మున్సిపాలిటీలో 24 వార్డుల పరిధిలో 33,732 మంది ఓటర్లు ఉండగా ఇందులో మహిళా ఓటర్లు 17,497, పురుషులు 16,222, ఇతరులు నలుగురు ఉన్నారు. నూతనంగా ఏర్పాటైన అశ్వారావుపేట మున్సిపాలిటీలో 22 వార్డులకు గాను మహిళా ఓటర్లు 8,761, పురుషులు ఓటర్లు 8,085, ఇతరులు నలుగురు కలిపి మొత్తం 16,850 మంది ఓటర్లున్నారు. కొత్తగూడెం, ఇల్లెందు, అశ్వారావుపేటలో కలిపి మహిళా ఓటర్లు 96,572 మంది ఉన్నారు. మున్సిపల్ పోరుకు సంబంధించి మహిళా ఓటర్లు దాదాపు లక్షకు చేరువలో ఉండడంతో అభ్యర్థుల గెలుపోటములను వారే ప్రభావితం చేసే అవకాశం ఉంది. ఏది ఏమైనప్పటికీ మున్సిపల్ ఎన్నికలు జరిగితే కొత్తగూడెం కార్పొరేషన్ లో పోటీ రసవత్తరంగా ఉంటుందని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు.

## మంగాపురంలో ఘనంగా భోగి పండుగ సంబరాలు



**నేలకొండపల్లి, మహా:** మండల పరిధిలోని మంగాపురం గ్రామంలో హిందువులకు అతి పవిత్రమైన సంక్రాంతి పండుగను మంగాపురం గ్రామ నీకు చెందిన జవాన్ ఆధ్వర్యంలో భోగి పండుగ వేడుకలను ఘనంగా బుధవారం నిర్వహించినారు. ఈ సందర్భంగా తెల్లవారు జామున నుండి పలుచోట్ల భోగిమంటలను ఏర్పాటు చేసి ఆయన ఆధ్వర్యంలో వేడుకల్లో పాల్గొన్నారు. చిన్నారులకు ఆయుష్ పెరిగేలా భోగి పండ్లు పోసి దీవించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .... నిత్యం దేశ సరిహద్దుల్లో ఉంటూ ఈరోజు ఇలా కుటుంబంతో గడపటం చాలా ఆనందాన్ని ఇచ్చిందని అన్నారు..భారతదేశం సంస్కృతికి సాంప్రదాయాలకు నిలయమైనదని, భవిష్యత్ తరాలకు వీటిని మనం రాబోయే తరాలకు అందజేయాలని,నేటి యువతకు ఇలాంటి సాంప్రదాయాలు పరిచయం చేస్తేనే,వారు కూడా వచ్చే తరాలకు వీటిని పంచుతారని తెలియజేశారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రతి ఇంట సంతోషాల పంట ఉండాలని,రైతులకు పంటలు చేతికొచ్చిన ఆనందంలో గోమాతలకు పూజలు చేసి, ప్రకృతికి ప్రసాదం అందించి,కొత్త బట్టలు,పిండి వంటలతో సుఖ సంతోషాలతో ఉంటున్నారని అన్నారు. ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ , ప్రతి ఇంటింటికి తిరిగి పలకరిస్తూ అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు,గ్రామ పెద్దలు, గ్రామస్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రైతన్నను గౌరవించే గొప్ప పండుగ సంక్రాంతి




**భద్రాద్రి బ్యూరో, మహా:** సంక్రాంతి, కనుమ పండు గలను పురస్కరించుకుని జిల్లా ప్రజలందరికీ జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ బుధవారం ఒక ప్రకటనలో హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. తెలుగువారి అతిపెద్ద పండుగ అయిన సంక్రాంతి ప్రతి ఇంటిలో సిరిసంపదలు ఆయురారోగ్యాలు నింపాలని ఆయన ఆకాంక్షించారు. ప్రకృతిని ప్రేమించే, రైతన్నను గౌరవించే గొప్ప పండుగగా సంక్రాంతి నిలుస్తుందని పేర్కొన్నారు. పంట చేతికి వచ్చిన ఆనందంతో రైతులు జరుపుకునే ఈ పండుగ గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు మరింత పునరుత్తేజాన్ని అందించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. కొత్త ఆశలు కొత్త వెలుగులతో ప్రజలు తమ జీవితాలను ప్రారంభించుకోవాలని, కొత్త సంవత్సరంలో జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. జిల్లా ప్రజలందరూ సుఖసంతోషాలతో సమృద్ధిగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ తెలిపారు.

## రెడ్ క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో 7.5 లక్షల విలువ గల వస్తువులు వితరణ



**మహా దుమ్ముగూడెం:** మండల పరిధిలోని మారుమూల ఏజెన్సీ ఆదివాసి గ్రామాలైన ములకలపల్లి, సిరిగుండం, మానుగట్ట, గద్దెమడుగు గ్రామాలకు చెందిన 200 మంది నిరుపేద కుటుంబాలకు భద్రాచలం రెడ్ క్రాస్ సొసైటీ సంస్థ ఆధ్వర్యంలో 7.5 లక్షల రూపాయల విలువగల వస్తువులను పంపిణీ చేశారు. రెడ్ క్రాస్ రాష్ట్ర అధ్యక్షుడు గవర్నర్ విష్ణు దేవ్ వర్మ సూచనలతో రవాణా సౌకర్యం లేని ఆదివాసి గ్రామాల్లోని చిన్నారులకు బట్టలు రగ్గులు, తార్పాలిన్ రెడ్ క్రాస్ భద్రాద్రి అధ్యక్షుడు లయన్ డాక్టర్ కాంతారావు ఆధ్వర్యంలో దుమ్ముగూడెం ఎస్సైలు గణేష్ రాజశేఖర్ చేతుల మీదుగా పేదలకు అందించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ... మారుమూల ప్రాంతాల అభివృద్ధి కొరకు రెడ్ క్రాస్ సంస్థ అందిస్తున్న సేవలు గొప్పవని ఇటువంటి సేవా కార్యక్రమాలు ఆదివాసి గ్రామాల్లోని పేదలకు అందించేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి వారి అభివృద్ధికి సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్ డాక్టర్ వేగి సూర్యనారాయణ లయన్ డాక్టర్ గొల్ల భూపతి రావు డాక్టర్ కామేశ్వరరావు రెడ్ క్రాస్ సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

మహా పత్రిక



# రంగ వల్లులు ఆడ బిడ్డల కళారూపాలు

- పోటీలో గెలుపు ఓటములు సహజం
- ఎంఎల్ కూనంనేని
- విజేతలకు బహుమతులు ప్రధానం

**భద్రాద్రి బ్యూరో, మహా:** చక్కగా చూడముచ్చటి రంగులతో వేసిన ఈ ముగ్గులు ఆడ బిడ్డల కళారూపాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఎంఎల్ఎ కూనంనేని సాంబశివరావు అన్నారు. స్థానిక శేషగిరి భవన్, సిపిఐ కార్యాలయంలో రోడ్, 7 నెంబర్ బజార్, పంజాబ్ గడ్డ ఏరియాల్లో సిపిఐ ఆధ్వర్యంలో సంక్రాంతిని పురస్కరించుకుని బుధవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీలో విజేతలుగా నిలిచిన వారికి కూనంనేని బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఏటా సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని ముగ్గుల పోటీలు సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ ముగ్గుల పోటీలో గెలుపు ఓటములు సహజమని ముగ్గుల వేసిన ప్రతీ ఒక్కరికీ బహుమతులు రావడం సాధ్యం కాదని, ముగ్గులో ఉన్న కళారూపాన్ని, రంగుల అమరిక, పండుగ శోభ ఉట్టి పడేలా వేసిన ముగ్గులను న్యాయ నిర్ణేతలు విజేతలను నిర్ణయిస్తారని చెప్పారు. బహుమతులు సాధించిన వారు మరింత కళాశోభితంగా ముగ్గులు వేసి ప్రతిభకు వదను పెట్టుకోవాలని, బహుమతులు రాని వారు కొత్త మెలుకులు నేర్చుకుని రాబోయే రోజుల్లో బహుమతులు సాధించేందుకు కృషి చేయాలన్నారు. సంక్రాంతి పండుగ రైతులు, రైతు కూలీల వండుగని, శ్రమకి తగిన ఫలితం ఇళ్లకు చేరిన వేళ ఆనందోత్సాహాల నడుమ చేసుకునే ముచ్చటైన వేడుకని చెప్పారు. మారుతున్న కాలంలో ముగ్గులు వేయడం, కల్లాపులు చల్లడం, ఇల్లు అలకడం వంటివి తగ్గిపోయాయని ఎక్కడ చూసినా ఫ్లోరింగ్, టైల్స్ కనిపిస్తున్నాయని చెప్పారు. ముగ్గులు వేయడం అలకడం వంటివి చేయడం ద్వారా శాస్త్రోక్తమైన లాభాలు ఉంటాయని శరీరంలోని నాడుల కదలికలు జరగడం ద్వారా ఆరోగ్యంగా ఉండేందుకు అవకాశం ఉంటుందని చెప్పారు. ఇలాంటి పర్వదినాల సందర్భంగా అయినా ముగ్గులు పోటీల్లో పాల్గొనాలని సూచించారు. ఈ సంక్రాంతి అందరి జీవితాల్లో కొత్త కాంతులు నింపాలని, రాబోయే రోజుల్లో మరింత ఉజ్వల భవిష్యత్తో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. సుమారు 300 మంది వరకు పాల్గొన్న ఈ ముగ్గుల పోటీల్లో ప్రధమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ప్రధానం చేయడంతో పాటు కన్సోలేషన్ బహుమతులు పోటీలో పాల్గొన్న ప్రతీ ఒక్కరికీ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్కే సాబీర్ పాషా, న్యాయనిర్ణేతగా మాజీ కౌన్సిలర్ మునిగడప పద్మ, కంచర్ల జమలయ్య, మునిగడప వెంకటేశ్వర్లు, లక్ష్మీ, కైసర్, షాహిన్, జోసఫ్ తదితరులు పాల్గొన్నారు.



# గృహజ్యోతి లబ్దిదారులకు డిప్యూటీ సిఎం లేఖల పంపిణీ

**చర్ల విద్యుత్ శాఖ ఏఈ డి. వెంకటేశ్వరరావు**



**మహా, చర్ల:** చర్ల మండలంలో ఉచిత విద్యుత్ పొందుతున్న రైతులకు గృహజ్యోతి వినియోగదారులకు ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సందేశం తో కూడిన లేఖలు బుధవారం విద్యుత్ శాఖ అధికారులు పంపిణీ చేశారు. విద్యుత్ గృహజ్యోతి లబ్దిదారులకు, ఉచిత విద్యుత్ పొందుతున్న రైతులకు డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క సందేశంతో కూడిన లేఖలను అందజేసి నట్లు తెలిపారు. వినియోగ దారులకు నేరుగా సిబ్బంది వెళ్లి వారి సర్వీస్ నెంబర్ పేరు మీద లేఖలు అందజేస్తు న్నారని, తద్వారా వినియో గదారులకు, సిబ్బందికి మధ్య మంచి సంబంధాలు నెలకొని, నాణ్యమైన విద్యుత్ సేవలు అందించడానికి దోహదపడు తుందని పేర్కొన్నారు. రైతులు వ్యవసాయ మోటార్ల వద్ద ఎటువంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తగా ఉండాలని కోరారు .ఈ కార్యక్రమంలో ఏడీఈ. పి. ప్రభాకర్ రావు , ఏఈ . డి .వెంకటేశ్వరరావు సబ్ ఇంజనీర్ బి.యుగేందర్, సిబ్బంది పాల్గొన్నారు

FOLLOW: @ANNTELUGU
15-1-2026
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక

# ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా మహా పత్రిక

## మేలు కొలిపే మహా పత్రిక కథనాలు భేష్ మంత్రి కొండా సురేఖ

## 2026 మహా పత్రిక క్యాలండర్‌ను ఆవిష్కరించిన మంత్రి



**వరంగల్ మహా:** వాస్తవ కథనాలను ప్రచురిస్తూ ప్రజలను చైతన్య పరుస్తూ అధికారులను మేలు కొలుపుతూ పత్రికా రంగంలోనూ ప్రసార రంగంలోనూ ఓ కొత్త ఒరవడిని సృష్టించిన మహా తెలుగు దినపత్రిక, ఏఎన్ఎన్ చానల్ వార్త కథనాలు అభినందనీయమని రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ పర్యావరణ అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ అనతి కాలంలోనే ప్రజాదరణ పొంది నిష్పక్షపాతంగా ప్రజా సమస్యల పై నిరంతరం పోరాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తున్న మహా పత్రికా యజమాన్యానికి ఈ సందర్భంగా మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. భోగి పండుగ సందర్భంగా బుధవారం మహా తెలుగు దినపత్రిక 2026 ఆంగ్ల నూతన సంవత్సర క్యాలండర్ ను మంత్రి కొండా సురేఖ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మహా పత్రిక యజమాన్యానికి, ప్రతినిధులకు, సిబ్బందికి, రాష్ట్ర ప్రజలకు సంక్రాంతి కనుమ పండుగల శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు గోపాల్ నవీన్ రాజ్, సీనియర్ నాయకులు మీసాల ప్రకాష్, 28వ డివిజన్ అధ్యక్షులు కురిమళ్ళ సంపత్ కుమార్, మాజీ కార్పొరేటర్లు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

